సూర్య

ఆదివారం 07 జనవరి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# నియోజకవర్గంపై పెద్దల ముసుగులో గద్దలు!

## - ప్రేమా!
## - దోపిడీకా..?



**గూడూరు, మేజర్ న్యూస్** వారంతా నేటి రాజకీయాల్లో "పెద్దలు"...అభ్యర్థుల ఎంపికలో తమ మాటే చెల్లుబాటు అవ్వాలంటూ అధిష్టానం వద్ద "గద్దల్లా" కొట్లాడుతున్నారు. అయితే ఈ "పెద్దలు ...గద్దల్లా" గూడూరు నియోజకవర్గంలో చేస్తున్న రాజకీయ వ్యవహారం చూస్తుంటే అభివృద్ధిపై కాదు సహజ వనరులపై దోపిడీపైనే అన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంలోనూ ఈ ప్రభుత్వంలోనూ "స్వలాభాల" కోసమేగూడూరు అభ్యర్థి ఎంపికపై అమిత ఆసక్తి చూపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముక్యంగా ఈ దఫా అధికార పార్టీ ఎంపికపై గనులు...సిలికా...క్వార్జ్ ఇసుక, భూములు మార్పిడి అన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గూడూరు నియోజకవర్గంలో అభ్యర్థుల ఎంపికలో పార్టీల్లో నెలకొన్న వాతావరణం ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం వివిధ మార్గాల్లో సేకరించుకున్న సమాచారం స్థానిక నాయకుల అభిప్రాయం తీసుకుని గెలుపు ప్రాతిపదికన ఎంపిక చేస్తారు. అయితే ఇక్కడ జరుగుతున్న తంతు రాజకీయాలకే ఓనమాలు నేర్పిన గడ్డపై నియోజకవర్గంతో సంబంధం లేని వారు చేస్తున్న వికృత క్రీడ పార్టీపై ప్రేమ... లేక ఇక్కడ లభించే విస్తారమైన సహజ వనరులు దోపిడీకి సాగిస్తున్న ప్రయత్నమా అన్నదానిపై జోరుగా ప్రచారం జరుగుతోంది.గూడూరు డివిజన్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సహజ వనరులకు నెలవు....చైతన్య వంతమైన రాజకీయాలకు పునాది...బ్రిటిష్ కాలంలోనే ప్రపంచ పటంలో నిలిచిన ప్రాంతం...దీనిపై ఆదిపత్యం కోసం నాటి కాంగ్రెస్.. తెలుగుదేశం నుంచి నేటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వరకు అభివృద్ధి కన్నా దోపిడీయే ఎక్కువగా ఉందన్న అభిప్రాయం. ప్రపంచ దేశాలతో మైకా..పల్సపర్..క్వార్జ్.... సిలిక..సుగంధ ద్రవ్యాలు.. ఇలా ఒకటేమిటి అన్ని రకాల వాణిజ్య కార్యకలాపాలకు

మిగతా 2లో

# ముత్తుకూరులో..... సామాజిక సాధికార యాత్ర.



### భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు.

**ముత్తుకూరు, జనవరి 6 (మేజర్ న్యూస్)** సామాజిక సాధికార యాత్ర విజయవంతం అయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ముత్తుకూరు మండల కేంద్రంలో ఈ యాత్రకు సంబంధించిన బహిరంగ సభ నిర్వహణ సాగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలకు సంబంధించిన నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వివిధ వాహనాల్లో పార్టీ కార్యకర్తలు ముత్తుకూరు చేరుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో సామాజిక సాధికార యాత్ర కార్యక్రమానికి పార్టీ ఘన స్వాగతం పలికింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని ప్రజలు మరోసారి ఆదరించాలని ఆయన కోరారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోసగాడని ఆయన మాటలు నమ్మొద్దని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులుబీ ద మస్తాన్ రావు మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు ప్రత్యేక

మిగతా 2లో

# ఆలన చూసే అమ్మల పై ఎస్మ చట్ట ప్రయోగం దురదృష్టకరం

### వైసీపీ పాలన లో అక్రమ కేసులు, చట్టాల దుర్వినియోగం, అణచివేత నిత్యకృత్యం గా మారింది.

### అంగన్వాడీల ఆగ్రహం వైసీపీ ప్రభుత్వ పతనానికి దారితీయనుంది

### - సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు



**నెల్లూరు,మేజర్న్యూస్:** న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సమ్మె చేపట్టిన అంగన్వాడీల దీక్షా శిబిరం ను మాజీ మంత్రి వర్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించి మద్దతు పలికారు. ఆయన వెంట టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల. వెంకటేశ్వర రెడ్డి , పలువురు టీడీపి నేతలు ఉన్నారు.

ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లడుతూ.......మనసు లేని ముఖ్యమంత్రి జగన్. 26 రోజులుగా అంగన్వాడీ ల సమ్మె నిరవధికంగా సాగుతున్నా ముఖ్యమంత్రి పట్టించుకోక పోవడం బాధాకరం.అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. వారి సమస్యలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి చర్చించాలి.నాడు ప్రతిపక్ష నేత గా రాజకీయ లబ్ధి కోసం అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కన్నా అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తానన్న జగన్ మోహన్ రెడ్డి నేడు మాట తప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టిన అంగన్వాడి మహిళల కోసం ఒక గంట సమయం కేటాయించే తీరిక కూడా ముఖ్యమంత్రి లేకపోవడం శోచనీయం. వైసీపీ పాలన లో అంగన్వాడి మహిళలు మాత్రమే కాదు, సర్వ శిక్ష అభియాన్,

మిగతా 2లో

# ముత్తుకూరులో..... సామాజిక సాధికార యాత్ర.



స్థానం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి చెందిందని ఆయన పేర్కొన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు తెలిపారు. అదేవిధంగా పార్లమెంటు సభ్యులు గురుమూర్తి మాట్లాడారు. సామాజిక న్యాయం వైకాపాకే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పాలన చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం లో కోట్లాది రూపాయలు అభివృద్ధి జరిగిందన్నారు. సామాజిక సాధికార యాత్ర సక్సెస్ కావడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క నియోజకవర్గంలోనే సుమారు 979 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అన్నారు. తదుపరి నియోజకవర్గ పరిశీలకలు కల్ప లత వందన సమర్పణ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, అన్ని మండలాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గృహ సారధలు, సచివాలయాల కన్వీనర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలన చూసే అమ్మల పై ఎస్మ చట్ట ప్రయోగం దురదృష్టకరం

పారిశుధ్యం... ఇలా ఏ ఒక్క రంగం లోని కార్మికులు సంతోషంగా లేరు. ఉపాధి హామీ కూలీల కన్నా తక్కువ వేతనంతో పని చేస్తూ, ఉద్యోగ భద్రతకు దూరమైన కార్మికులు ఒక్క అంగన్వాడి మహిళలు మాత్రమే.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంగన్వాడి మహిళలకు రూ.10,500 ల వేతనం అందేది. వైసీపీ పాలనలో ఇంటి ఖర్చులు, ధరలు నాలుగు రెట్లు పెరిగాయి. వాటితో పోల్చితే అంగన్వాడీ ల వేతనం 40 వేలకు పైగా ఇవ్వాలి.న్యాయమైన డిమాండ్లతో సమ్మె చేపట్టిన అంగన్వాడి మహిళల సమస్యలను పరిష్కరించకపోతే దాని ఫలితం జగన్మోహన్ రెడ్డి తప్పక అనుభవించి తీరాల్సిందే.కార్మిక ఆగ్రహానికి, ప్రజా వ్యతిరేకత కు గురై నిలిచిన ప్రభుత్వం చరిత్ర లో లేదు. ప్రజల తీర్పుకు ఎవరూ అతీతులు కాదు. రానున్నది తెలుగుదేశం, జనసేన ప్రభుత్వమే. ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అంగన్వాడి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి తో కృషి చేస్తాం.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనండి




## - కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**విజయవాడలో ఈనెల 19వ తేదీన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో "జన్ భాగీదారి" కార్యక్రమంలో భాగంగా

అంబేద్కర్ స్మృతి వనం, సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణను పురస్కరించుకుని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో జిల్లా వ్యాప్తముగా చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు ప్రజలందరినీ స్వాగతిస్తూ హృదయపూర్వకముగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ క్రింది కార్యక్రమాల వివరములను కమిషనర్ వివరించారు.

తేది 08.01.2024 సోమవారం : నెల్లూరు నగరములోని వి.ఆర్.కళాశాల కూడలిలోని డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహము వద్ద ప్రత్యేక కార్యక్రమములతో పాటు జిల్లా పరిధిలోని అన్ని అంబేద్కర్ విగ్రహాలకు సుందరీకరణ పనులు నిర్వహించి, పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించడం, ప్రతిజ్ఞ చేయటం. అన్ని పాఠశాలల్లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం.

తేది 09.01.2024 మంగళవారం: నెల్లూరు నగరములోని స్థానిక కస్తుర్బా కళాక్షేత్రంలో "డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ %--% సామాజిక న్యాయం" అంశం పై జిల్లా స్థాయి సభను నిర్వహించడం.తేది 10.01.2024 బుధవారం: రక్తదాన శిబిరం నిర్వహణ. వేదిక : యన్.జి.ఓ హోమ్, యం.జి.బి మాల్ ఎదురుగా, జి.యన్.టి రోడ్, నెల్లూరు నగరం.తేదీ 11.01.2024 గురువారం : 1. జిల్లా స్థాయిలో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గారి ఫోటోఎగ్జిబిషన్ నిర్వహణ. వేదిక 1.ఆర్.టి.సి బస్టాండ్ 2.చిల్డ్రన్స్ పార్కు - నెల్లూరు నగరం.

2."డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ %--% సామాజిక న్యాయం" జిల్లా స్థాయి ఎస్సే రైటింగ్ పరీక్ష నిర్వహణ. వేదిక : డి.కె. మహిళా కళాశాల ప్రాంగణం. - నెల్లూరు నగరం. (మొదటి బహుమతి %--% 1 లక్ష రూపాయలు. రెండవ బహుమతి %--% 75 వేల రూపాయలు. మూడవ బహుమతి %--% 50 వేల రూపాయలు.12 నుంచి 15 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులకు ఉదయం 10 గంటలకు. 16 నుంచి 18 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటలకు).

తేది 12.01.2024 శుక్రవారం: నెల్లూరు నగరములోని స్థానిక వి.ఆర్.కళాశాల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం కార్యక్రమము నిర్వహణ.

పై కార్యక్రమాలలో ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి రోడ్డుపై పడిన ద్విచక్ర వాహనదారుడు మృతి

**నెల్లూరు,మేజర్‌న్యూస్**మనుబోలు గ్రామానికి చెందిన బిజెపి మండల అధ్యక్షులుగా పనిచేస్తున్న ఓడూరు శ్రీనివాసులు (44) అనే వ్యక్తి అయ్యప్ప మాల ధరించి ఇటీవల శబరిమల వెళ్ళొచ్చి ఆ ప్రసాదాలు మితాత్మకూరులోని తన సోదరికి ఇద్దామని ద్విచక్ర వాహనం మీద వెళుతుండగా వీరంపల్లి పొదలకూరు రహదారి లో బండేపల్లి సమీపంలో రహదారిపై ఉన్న గుంతల్లో ద్విచక్ర వాహనం పడడంతో అదుపుతప్పి



రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయమై తీవ్ర రక్త స్రావం తో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు.. అందరితో ఎంతో మంచిగా ఉండే శ్రీనివాసులు రోడ్డు ప్రమాదానికి గురై హఠాత్తుగా మరణించడంతో ఇటు కుటుంబ సభ్యులు అటు మండల ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు....

# నియోజకవర్గంపై పెద్దల ముసుగులో గద్దలు!

నెలవు గూడూరు డివిజన్. అలాంటి రోజులలోనే వ్యాపారం..వాణిజ్యం...రాజకీయాలు ఏ రంగంలో వారిది ఆ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన రోజులవి. ఏ దేశ మేగినా ఎందు కాలిడినా...ఎంత సంపాదించినా నా వాళ్లు నా ప్రాంతం లక్ష్యంగా అప్పటి వారు అభివృద్ధి కాంక్షించే వాళ్లు. ఇది గతమైనా రాజకీయాలకు నాందిగా ఈ ప్రాంతం నుంచి జిల్లా... రాష్ట్ర.. దేశ రాజకీయాలను శాసించిన నాయకులకు పుట్టినిల్లు. ఏనాడూ ఆ నాయకులు నియోజకవర్గం అభివృద్ధి తప్ప మిగిలిన వాటి గురించి పట్టించుకో లేదని చెప్పవచ్చు. రెండవ తరంగా వచ్చిన నేతలు ఒకడుగు ముందుకేసి భవిష్యత్ తరాలకు వెనకేయడం ప్రారంభించారని చెప్పవచ్చు. కాంగ్రెస్ కనుమరుగు అవుతున్న తరుణంలో తెలుగుదేశం.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు నువ్వానేనా అన్నట్లు సాగిస్తున్న విధ్వంసంపై నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలుగుదేశం వ్యాపారం.. రాజకీయాలను సమ్మిళితం చేస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థీకృతం చేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గూడూరు నియోజకవర్గంపై పెత్తనం కోసం నాయకులు ఎత్తుకు పై ఎత్తులు వేసుకుంటూ సాగిస్తున్న రాక్షస క్రీడ(దోపిడి) నివ్వెరపరుస్తోంది. డివిజన్ లోని సహజ వనరులే లక్ష్యంగా రాజకీయాలు సాగుతున్నాయి. నియోజకవర్గంలో నాడు శాసించిన చేతులు నేడు యాచించే స్థాయికి చేరడంతో సంబంధం లేకుండా ఊరు పేరు లేని నాయకులు నియోజకవర్గంలో పెత్తనం కోసం వెంపర్లాడుతున్నారు. సిలిక.. ఇసుక... క్వార్ట్జ్... ఎర్రచందనం... ఇలా ఒక్కో సహజ సిద్ధమైన సంపదను ఒక్కో నాయకుడు దోచుకునేందుకు రాజకీయ ఆదిపత్యం కోసం పావులు కదుపుతున్నారన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి. అధికారం ముసుగులో దోపిడీకి రాజమార్గం చేసుకునేందుకు గూడూరు కేంద్రంగా మారిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎర్రచందనం సరిహద్దులు దాటాలన్నా..సహజ సిద్ధమైన సిలిక... ఇసుక అక్రమంగా తరలించాలన్నా గూడూరు తమ చేతుల్లో ఉండాలన్న లక్ష్యంగా పెద్దలు పావులు కదుపుతున్నారు. వీరికి నియోజకవర్గంతో సంబంధాలు లేకపోయినా... అభివృద్ధి కోసం పాటుపడిన దాఖలాలు లేకున్నా ఇక్కడ అభ్యర్థులను నిర్ణయించేందుకు వీళ్లు పోటీ పడుతున్నారు. ఇప్పటికే అభ్యర్థి ఎంపిక విషయంలో చిలికి చిలికి గాలీవానగా మారింది ఇప్పటికనా నియోజకవర్గంలో అధికార పార్టీ అభ్యర్థి ఎంపికలో స్థానిక నాయకులకు ప్రాధాన్యం ఇచ్చి వాళ్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటార లేక "పెద్దల" సర్వేలకే తల ఊపుతార చూడాల్సి ఉంది.

# వి ఎస్ యూ లో నూతన కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్...



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**కాకుటూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.ఎం.సుందరవల్లి ఆదేశాల మేరకు నూతన కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ మరియు అడిషనల్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ మేరకు నూతన కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా డాక్టర్ ఆర్.మధుమతి బాధ్యతలు స్వీకరించారు. మునుపు ఉన్న అడిషనల్ కంట్రోల్లర్స్ డాక్టర్ కోట.నీలమణికంఠ స్థానంలో డాక్టర్ కె.వి.ఎల్ కన్య రావు డాక్టర్ ఆర్.మధుమతి స్థానంలో డాక్టర్ ఏ.శివశంకర్ రెడ్డి అడిషనల్ కంట్రోలర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఉపకరిపతి ఆచార్య జిఎం సుందరవల్లికి రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డికి మరియు విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.విజయ ఆనంద కుమార్ బాబుకి ధన్యవాదాలు తెలుపుతూ వారిపై పెట్టిన నమ్మకాన్ని విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తామని అదేవిధంగా బోధన మరియు బోధ నేతర సిబ్బంది వారి యొక్క సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు.

## సంగం గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ.. ఏపీ ఫుడ్ కమిషనర్ నెంబర్. జి. దేవి..



**సంగం.మేజర్ న్యూస్.**సంగం లోని స్ధానిక బాలికల గురుకుల పాఠశాలను ఏపీ ఫుడ్ కమిషన్ మెంబర్ జి దేవి ఆకస్మిక తనిఖీ శనివారం నిర్వహించారు. డైనింగ్ హాల్ లో ఉన్న వంటగది, సరుకులు నిల్వ చేసే గదులను పరిశీలించి.. సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూను పాటిస్తున్నారా లేదా అని పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించి భోజన రుచి చూశారు.ఈ సందర్భంగా భోజనం తింటున్న విద్యార్ధుల వద్దకు వెళ్లి భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడి పాఠశాలలు, హాస్పటల్లను ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలు పాఠశాలలో విద్యార్ధులు మధ్యాహ్నం భోజనం తినకుండా ఇంటి నుండి క్యారేజీ తీసుకువస్తుండటాన్ని గమనించామని అన్నారు. విద్యార్ధులు పాఠశాలలోనే భోజనం చేసేలా అవగాహన కల్పించాలని హెడ్మాస్టర్ కు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు.ప్రతి పాఠశాలలో 100 శాతం విద్యార్ధులు మధ్యాహ్న భోజనం తినడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి రమేష్, ఐసిడిఏస్ అధికారులు, డి ఎస్ ఓ వెంకటేశ్వర్లు,ప్రిన్సిపల్ సుమతి,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రాన్ని,రేషన్ డిస్ట్రిబ్యూషన్. వాహనం తనిఖీ... జాయింట్ కలెక్టర్. రోనంకి కూర్మానాద్..



**సంగం. మేజర్ న్యూస్.**సంగం సాయినగర్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ,రేషన్ డిస్ట్రిబ్యూషన్ వాహనాన్ని జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్ శనివారం తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రం లో పౌష్టికాహారం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం రేషన్ వాహనాన్ని తనిఖీ చేసి రేషన్ పంపిణీ తీరుపై లబ్ధిదారులతో మాట్లాడారు. రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికుల సమ్మె నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు గర్భవతులు ఇబ్బందులు పడకుండా సచివాలయం సిబ్బందిచే కేంద్రాలను నడిపిస్తున్నామని తెలిపారు.పండుగ వస్తున్న నేపథ్యంలో త్వరితగతిన రైస్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. జిల్లాలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీ ప్రక్రియ సజావుగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# నూతన పంటల సాగు రైతుకు లాభాలు బాగు



### సాగులో నూతన వరవడి రైతు రాజేష్

**వింజమూరు మేజర్ న్యూస్**నూతన పంటలు వినూత్న సాగుబడి విధానాలు ఈ రెండింటి అమలు రైతుని ప్రత్యేకంగా నిలబెడతాయి. మనం ఏ పంటను పండించగలం ,మనకున్న అవకాశాలు ఏమిటి .పండించిన పంటను మార్కెట్ చేసుకోగలమా లేదా అని సరి చూసుకుంటే చాలు. అవే రైతు జయాపజయాలను నిర్ణయిస్తాయి .మోసపోతా విధానాలు కాకుండా సరికొత్త ఆలోచనలకు బీజం పోస్తే విజయవకాశాలు ఎప్పటికైనా వరిస్తాయి. అనేదానికి ఇప్పుడు మనం చూపించబోయే రైతే ఉదాహరణ ఇంతకీ ఎవరా రైతు ఏం పంట పండించారు అనేదే కదా మీ ప్రశ్న. నన్నారి గురించి విన్నారా మీరు ఎప్పుడైనా ఆ నన్నారి తో కనివిని ఎరుగని ఆదాయం చూపించబోతున్నారు. వింజమూరు మండలం లోని చంద్రపడియ లో నన్నారి సాగుచేస్తున్న రైతు రాజేష్ పై ప్రత్యేక కథనం .ఆయుర్వేదంలో నన్నారికి ప్రత్యేక స్థానం ఉంది ఆరోగ్య ప్రదాయనిగా పలు రకాల రుగ్మతలకు మంచి ఔషధంగా నన్నారి వాడకం ఎక్కువ సుగంధపాలుగా పిలిచే ఈ నన్నారి వేరును వేసవి వేడి తాపం నుంచి రక్షణ కల్పించేందుకు చలువ పానీయంగా తీసుకుంటారు. ఇంతటి ప్రయోజనాలు ఉన్న నన్నారి సాగును గత ఆరు నెలలుగా చేపట్టారు .ఉదయగిరి నియోజకవర్గంలో సుమారు 30 ఎకరాలలో ఈ నన్నారి సాగును చేస్తున్నారు . ఈ నన్నారి విత్తనాలు అడవిలో ఉన్న కారణంగా కొంతమంది గిరిజనుల ద్వారా విత్తనాలను సేకరించి ఆ విత్తనాలను నర్సరీలలో సుమారు 40 రోజులు పాటు మొక్కను పెంచి సాగును ప్రారంభించారు. గరిష్టంగా ఎకరాకు 60 వేల వరకు ఖర్చు అవుతుందని పలువురు రైతులు తెలిపారు. అయితే గతంలో ఈ మామిడిలో అంతర పంటలుగా ఎక్కువ మంది రైతులు అపరాల సాగును చేసేవారు. ఈ అపరాలలో కూడా గణనీయంగా పెసర, మినుము వంటి పంటలను సాగు చేసేవారు .అయితే ఈ అపరాలు సాగు చేసే రైతులకు అయితే అనావృష్టి లేకుంటే అతివృష్టి అనే చందంగా మిగిలింది.

ఈ అపరాల సాగు ను ప్రతి ఏడాది మామిడిలో అంతర పంటలుగా సాగు చేస్తున్న రైతులకు నష్టాలే మిగిలాయి .కానీ అందుకు భిన్నంగా వింజమూరు మండలం చంద్రపడియ గ్రామంలో రైతు అంతర పంటగా నన్నారిని ఎంచుకున్నారు .నన్నారి అంటే మరేదో కాదు సుమా వేసవిలో అధికంగా వినియోగించే షరబత్ వేరు .అయితే నన్నారి అనేది అందరికీ తెలియదు .ఈ నన్నారిని పలు రకాల ఆయుర్వేద మందులలో కూడా ఉపయోగిస్తారు. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు ఈ నన్నారి ఒక దివ్య ఔషధం. నెల్లూరు జిల్లాకు అంతగా పరిచయం లేని నన్నారి సాగు ప్రకాశం జిల్లాలో అధికంగా సాగు చేస్తారు ఇలా కొత్తగా ప్రయత్నిద్దాం అనే ఉద్దేశంతో రైతు రాజేష్ నన్నారి సాగును చేపట్టారు రైతు రాజేష్ . ఈ పంటను సుమారు ఐదు నెలల నుంచి ఆరు సంవత్సరాల వరకు పెంచవచ్చని ఆయన తెలిపారు. అపరాల సాగు ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని ఈ నన్నారి సాగుకు మొక్క దశలో పెట్టే పెట్టుబడి మాత్రమే అవుతుందని పలువురు రైతన్నలు తెలిపారు. మామిడి ఆశించిన స్థాయిలో లాభాలు రాకపోగా అతివృష్టి కారణంగా ప్రతి ఏడాది నష్టాలే చవిచూస్తున్నామని రైతులు తెలిపారు .అయితే అన్ని విధాలుగా లాభసాటిగా ఉంటుందని ఈ నన్నారి సాగును చేపట్టడం జరిగిందని అన్నారు.

సుగంధ పాలుగా పిలిచి నన్నారి

సుగంధ పాలుగా పిలిచే నన్నారిని సాగును రైతులు ఏర్పాటు చేసుకొని రైతులు సాగు చేస్తున్నారు. ఎకరా నన్నారి సాగుకు 60 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని ఎకరాకు ఆరు టన్నుల వరకు నన్నారి గడ్డలు దిగుబడి వస్తుందని రైతులు చెప్తున్నారు. అయితే గతంలో కిలో 400 రూపాయలు ధర పలికేదని రైతులు చెబుతున్నారు ప్రస్తుతం 300 నుంచి 350 రూపాయలు ఉందని రైతుకు ఎంతో లాభదాయకంగా నన్నారి సాగు ఉంటుందని వారు తెలిపారు . అంతర పంటలు సాగు చేసే రైతులు నన్నారి సాగు చేయడం వల్ల లాభాలు చేకూరే అవకాశం ఎక్కువగా ఉందని వారు తెలిపారు. అయితే అన్ని సాగులకంటే భిన్నంగా ఈ సాగుకు ప్రత్యేకత ఉంది గరిష్టంగా గిట్టుబాటు ధర లేని సమయంలో నన్నారి సాగును కొనసాగించవచ్చని ధర ఉన్నప్పుడే ఈ నన్నారి వేరును తీసి విక్రయించుకోవచ్చని రైతులు తెలియజేశారు .మిగతా అన్ని సాగులతో పోల్చుకుంటే రైతుకు ఎలాంటి నష్టం ఈ నన్నారి సాగు వల్ల చేకూరదని తెలిపారు.

# ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను ప్రారంభించిన కొండ్రెడ్డి రంగారెడ్డి

### శ్రీ ఊళ్ళమ్మ తల్లి కుంభాభిషేకం సందర్భంగా ఎడ్ల బలప్రదర్శన ఏర్పాటు



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.... ...** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ మునిసిపల్ కార్పొరేషన్ డివిజన్లో కోడూరుపాడు గ్రామంలో శ్రీ ఊళ్ళమ్మ తల్లి కుంభాభిషేకం సందర్భంగా ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను శనివారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒకటి రెండు డివిజన్ల కార్పొరేటర్లు జానా నాగరాజ్ గౌడ్, పి రామ్మోహన్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, లేబూరు పరమేశ్వర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ముచ్చకాయల వేణు యాదవ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, యేసునాయుడు, వేలూరు శ్రీధర్ రెడ్డి, సిహెచ్ సూరిబాబు, వై శ్రీనివాసులురెడ్డి తదితరులతోపాటు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాన్ మెడలిస్ట్ సెటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని అగ్నిమాపక కేంద్రం నందు ఈనెల 12వ తేదీన నాన్ మెడలిస్ట్ షటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ప్రారంభం అవుతుందని వి ఎస్ బి ఎ కార్యనిర్వహకులు బ్రహ్మం కాజా మొహిద్దీన్ మల్లికార్జునులు తెలిపారు ఈ పోటీలకు ఎంట్రీ పీజు300 రూపాయలు ఈనెల 11వ తేదీ లోపల చెల్లించి తమ టీమును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు ఈ పోటీలలో విజేతలైన మొదటి బహుమతి పదివేల116 రెండో బహుమతి 7116 మూడో బహుమతి 5116 నాలుగో బహుమతి 4116 రూపాయలు తో పాటు షీల్డ్ లు అందించబడుతుందని తెలిపారు ఈ పోటీలలో పాల్గొనేవారు కొన్ని షరతులను పాటించాలని తెలిపారు ఆటలో తుది నిర్ణయం ఎంపైర్లే అని ఆట సమయానికి 30 నిమిషాలకు ముందుగా హాజరు కావాలన్నారు మద్యం తాగిన వారు అర్హులని ఈ టోర్నమెంటు నాకౌట్ పద్ధతితో జరుగుతాయన్నారు ఫైనల్ గేమ్ బెస్ట్ ఆఫ్ త్రీ పద్ధతిలో 21 పాయింట్లకు జరుపబడుతుందని తెలిపారు కావున ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆధార్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 9989018171 8008377456 7013132759 ఈ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు

## నేడు పింఛన్ల పంపిణీ



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి మండలంలో ఆదివారం మండల కేంద్రమైన ఎంపిడిఓ కార్యలయం నందు ఉదయం 10 గంటలకు గంటలకు అవ్వ తాత లు వితంతువు లకి పెంచిన 3000 రూపాయలు పింఛన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందిమండల కన్వీనర్ గానుగ పెంట ఓబులరెడ్డి పేర్కొన్నారు . ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి పాల్గొననున్నారు.. ఈ కార్యక్రమం కి మండలం లోని అధికారులు నాయకులు వాలంటీర్లు,గృహ సారథులు,సచివాలయం కన్వినర్ లు, కార్యకర్తలు పెన్షనర్లు హాజరై జయప్రదం చేయాలన్నారు .

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ విజయవంతం చేయాలి



**వింజమూరు మేజర్ న్యూస్** బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి తెలిపారు శనివారం వింజమూరులో మండల నాయకులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం వేగవంతం కావాలని ఆయన అన్నారు రానున్న ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం విజయం సాధిస్తుందని ప్రభుత్వం అధికారంలో రాగానే బాబు ఇచ్చిన కార్యక్రమాలన్నీ తప్పక నెరవేరుతాయని ఈ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలన్నారు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చూడాలని ఆశగా ఉన్నారన్నారు బొల్లినేని వెంకట రామారావును ఎమ్మెల్యేగా గెలిపించి ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా రెపరెపలాడేలా అందరం కలిసి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు అభివృద్ధి అంటే బొల్లినేని అనే విధంగా ఉంటుందని తెలిపారు కావున ప్రతి కార్యకర్త ఒక సైనికులు నా పని చేసి తెలుగుదేశం జెండాను రెపరెపలాడించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు ఓంకారం వేణుగోపాల్ గురజాల వాసు నాయుడు మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు దుద్దుగుంట శ్రీనివాసులు అంకి పెద్దబ్బయ్య తిరుపతి ఆచారి షేక్ ఖాజావలి అంచూరి శ్రీనివాసులు అబ్దుల్ నబి ఎరుకల నాయుడు కృష్ణయ్య తదితరులు ఉన్నారు

## సహకార సంఘ అధికారిని కలిసిన ....మలిరెడ్డి

**వింజమూరు మేజర్ న్యూస్** జిల్లా సహకార శాఖ అధికారిణి సుధా భారతిని శనివారం వింజమూరు సొసైటీ చైర్ పర్సన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి కలిశారు ఈ సందర్భంగా ఆయన వింజమూరు మండల రైతులకు అందుబాటులో ఉండే విధంగా రెండు గోడములను నిర్మించేలా కృషి చేయాలని కోరినట్టు ఆయన తెలిపారు ఈ గోడంల వలన మండల రైతులు తమ ధాన్యమైన సెనగలు ఇతర పంటలను నిల్వ ఉంచుకొని సరైన గిట్టుబాటు ధర ఉన్నప్పుడు వాడిని అమ్ముకునే విధంగా అవకాశం ఉంటుందని తెలిపారు వర్షాకాలంలో పంటలు వచ్చినప్పుడు వీటిలో నిలువ చేసుకునేందుకు వీలుంటుంది అన్నారు అలాగే సంఘానికి కొత్త పథకాలపై గురించి చర్చించినట్టు ఆయన తెలిపారు

# నవరత్నాలతో నవ మోసాలు.

**కొడవలూరు మేజర్ న్యూస్.** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి విమర్శించారు. మండలంలోని నార్త్ రాజుపాలెంలో ఉన్న కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో వంద రోజుల్లో రాష్ట్రంలో ఉన్న ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పతనమవుతుందని తెలిపారు ముఖ్యంగా ఉద్యోగాలు లేక యువత అల్లాడిపోతున్నారని నవరత్నాలు పేరిట ప్రజలను మోసం చేయడంతో పాటు వారి జీవితాలతో ఆటలాడుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు రాష్ట్రంలో ఈ ప్రభుత్వ పాలన నచ్చకే ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఆ పార్టీని వీడుతున్నారని గుర్తు చేశారు ఇందులో భాగంగానే పాత వంగలకు చెందిన అనేకమంది వైసిపి నాయకులు కార్యకర్తలు తమ పార్టీలో చేరటం అభినందనీయమన్నారు ఇది చాలా సంతోషకరమైన విషయం అని ఎందుకు కారణమైన రవీంద్రనాథ్ అభినందిస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వంలో ఎక్కడా కూడా అభివృద్ధి లేదని గత మన తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని ఎందుకు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు మరో వంద రోజుల్లో



ఈ ప్రభుత్వం పతనమై నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందించడంతో పాటు సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు . అనంతరం పాత వంగల్లు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు పోలంరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోరంత ఇచ్చి కొండంత ప్రచారం చేసుకోడానికి జగన్ రెడ్డి సిగ్గు పడాలి



**కొండాపురంమేజర్ న్యూస్:::** చంద్రబాబు ఐదేళ్లలో రూ.1800 పెంచితే జగన్ రెడ్డి పెంచింది 750 మాత్రమే చంద్రబాబు ఐదేళ్లలో 20 లక్షల కొత్త పెన్షన్లు ఇస్తే జగన్ రెడ్డి పెంచింది 10 లక్షలు మాత్రమే వృధ్ధుల పెన్షన్ పై కూడా నిజాలు మాట్లాడలేని దిక్కుమాలిన సీఎం మనదరిద్రం గంజాం రాఘవేంద్రనెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర మీడియా సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా రాఘవేంద్ర మీడియాతో మాట్లాడుతూ. అబద్దం తప్ప నిజం మాట్లాడలేని ముఖ్యమంత్రి ఉండటం మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ధ్వజమెత్తారు. అధికారంలోకి వస్తే రూ.3వేలు పెన్షన్ ఇస్తాని నమ్మించి వంచించిన జగన్ రెడ్డి పెన్షన్ల గురించి మాట్లాడే నిజాలు చెప్పే ధైర్యం ఉందా అని నిలదీశారు. రూ.3 వేల పెన్షన్ పై మాట మార్చి ఒక్కొక్కరికి రూ.30వేలు ఎగనామం పెట్టారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి రూ.200 ఉన్న పెన్షన్ 2019 నాటికి రూ.2000 చేశారు. అంటే ఐదేళ్లలో రూ.1800 పెంచారు. పెన్షన్ లబ్దిదారుల సంఖ్య 34 లక్షల నుండి 54.25 లక్షలకు పెంచారు. జగన్ రెడ్డి ఇప్పటి వరకు పెంచింది రూ.750 మాత్రమే అయినా సిగ్గులేకుండా ఉద్ధరించానని చెప్పుకుంటున్నాడు. చంద్రబాబు ఐదేళ్లలో రూ.7లక్షల కోట్ల బడ్జెట్ మాత్రమే ఉన్నప్పటికీ 20 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు ఇచ్చి, పెన్షన్ మొత్తాన్ని కూడా రూ.1800 వరకు పెంచారు. రూ.12లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ఖర్చు చేసిన జగన్ రెడ్డి ఐదేళ్లలో కొత్తగా ఇచ్చిన పెన్షన్లు 10 లక్షలు మాత్రమే. పెంచింది రూ.750 మాత్రమే. చరిత్రలో తొలిసారిగా కిడ్నీ, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి బాధితులకు పెన్షన్లు, గిరిజనులకు, కల్లుగీత కార్మికులు, డప్పు కళాకారులు, మత్స్యకారులు, చెప్పులు కుట్టేవారికి పెన్షన్ ఇచ్చింది చంద్రబాబే. జగన్ రెడ్డి రద్దు చేయడం తప్ప కొత్తగా ఎం చేశారో సమాధానం చెప్పాలని రాఘవేంద్ర డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పనితీరుపై చర్చించుకోండి.



## - కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి.

**కోవూరు మేజర్ న్యూస్** గడచిన నాలుగున్నర సంవత్సరంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచి పనులను కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సూచించారు. మండల కేంద్రమైన కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పెన్షన్ కానుకను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా కనిపించినటువంటి ఇతర పార్టీల నాయకులు ఇప్పుడు ప్రజల వద్దకు వస్తున్నారని ఎన్నికలు దగ్గరకు వస్తేనే ప్రజలకు గుర్తుకు వచ్చారని ప్రశ్నించారు ప్రజలంతా వారి వారి కుటుంబ సభ్యులతో కూర్చొని ఈ నాలుగున్నర సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మనకు ఏమి చేసిందని చర్చించుకుని తిరిగి వైసిపి పార్టీకి ఓటు వేయాలని కోరారు ఇచ్చిన మాట ప్రకారం పెంచుకుంటూ మూడు వేల రూపాయల వరకు చేశామని గుర్తు చేశారు అంతేకాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలతో పాటు ఇవ్వని వాగ్దానాలను కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్న మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మనందరం చూడాలని అందుకు సిద్ధంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో డి ఏ ఏ బి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి కోవూరు ఏఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి. మండల కన్వీనర్ సుబ్బారెడ్డి ఎంపీడీవో శ్రీహరి తహసిల్దార్ పద్మజ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తర క్రియల్లో పాల్గొన్న కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం పాత ఊరు చెందిన కూరపాటి చిన్న కొండారెడ్డి కార్యక్రమంలో శనివారం కావలి ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి చిన్న కొండారెడ్డి ఉత్తర క్రియలకు హాజరయ్యారు. మొదటిగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వాళ్ళ కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. వీరితోపాటు టిడిపి నాయకులు ఉన్నారు.

## పొదలకూరు గర్ల్స్ స్కూల్ టీచర్ జ్యోతికి సావిత్రీబాయి పూలే అవార్డు



**పొదలకూరు మేజర్ న్యూస్..** దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయినీ సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని యూటీఎఫ్ వారు ప్రదానం చేస్తున్న సావిత్రీబాయి పూలే అవార్డుకు పట్టణంలోని డీఎన్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న జ్యోతి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా డీఎన్ఆర్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జ్యోతిని, హెచ్.ఎం, తోటి ఉపాధ్యాయులు శాలువా,పూలమాలతో సత్కరించారు. ఏటా యూటీఎఫ్ వారు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, అవార్డులతో సన్మానించడం శుభపరిణామని హెచ్.ఎం పెర్సిస్ అన్నారు.సావిత్రీబాయి పూలే కృషి వల్లనే నేడు మహిళలు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. సాయంత్రం జ్యోతి ఈ అవార్డును స్థానిక యూటీఎఫ్ భవన్ లో యూటీఎఫ్ నాయకుల చేతుల మీదుగా అందుకోనున్నారు.

## దర్గాను దర్శించుకున్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాను ప్రముఖ డాన్స్ మాస్టర్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలీఫ్ వస్త్రాలు ఉంచి పూల దుప్పట్లు వేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి
గురుకుల కిషోర్, ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు ఏ.ఎస్. పేట మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాషా మండల ఉపాధ్యక్షుడు ఫిరోజ్,అబిద్ ఆలీ కాలేష,రహమత్ అలీ టీడీపీ పార్టీ జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె సమ్మె.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోఅంగన్వాడీల డిమాండ్ల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె 26వ రోజు కూడాకొనసాగుతుంది. శనివారం అంగన్వాడీలు ఒంటి కాలుపై నిలుచుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ, అంగనవాడి టీచర్లు హెల్పర్లు 26 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేయడం ప్రభుత్వానికి తగదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారని అన్నారు. అంగనవాడీలు అడుగుతున్నది న్యాయమైన డిమాండ్లను సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం న్యాయం కొరకు పోరాడుతుంటే నిర్బంధాలను ప్రయోగించి ఉద్యమాలను అణిచివేయాలని చూడటం చాలా దుర్మార్గమని కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలను ప్రయోగించిన ప్రభుత్వాలు ఏవి కూడా అధికారంలో లేవని మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకసారి పునరాలోచించాలని అంగన్వాడీల పోరాటాలను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నిర్బంధాలు ప్రయోగించి ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని నిర్బంధాలతో పోరాటాలు అగవని వెంటనే స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్ అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకులు టి రఘురావమ్మ, సుభాషిని, విజయలత, పెంచలమ్మ, ఆష, తోపాటు అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీరని అన్యాయం



**... మద్య నిషేధం పై మాట తప్పారు... మడమ తప్పారు**

**... టిడిపి జనసేనకు 57 ఓట్ల**

**శాతంతో 160 సీట్లు ఖాయం**

**.... టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....**గడిచిన నాలుగున్నరేళ్ళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీరని అన్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు.నెల్లూరు నగరంలోని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ లను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రశ్నిస్తే పోలీస్ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మతం,ప్రాంతం చూడమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు అన్ని వర్గాలను పట్టిపీడిస్తున్నారన్నారు.విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచి సామాన్యుడిపై మోయలేని భారాలను మోపారని, ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా మోపని విధంగా చివరకు చెత్తను కూడా వదలకుండా చెత్త పన్ను వేశారని విమర్శించారు. గత ఎన్నికలకు ముందు మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి మడమ తిప్పారని ఆయన ధ్వజమెత్తారు. నెల్లూరు రూరల్ లో బీసీ భవన్ అసంపూర్తిగా నిధులు లేక మూలన పడిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాయమని 57% ఓట్లతో 160 సీట్లను గెలుపొందుతామన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల పరిరక్షణ రక్షణ చట్టాన్ని తీసుకువస్తామన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రా కదలిరా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున స్పందన వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పేరుతో రూపొందించిన పథకాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తాటి వెంకటేశ్వర్లు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, మలినేని వెంకయ్య నాయుడు, కాకుపల్లి శివ, నందిపాటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ యంత్రాలపై అవగాహన సదస్సు

**సీతారామపురం మేజర్ న్యూస్** ఎన్నికల సమీపిస్తున్న వేళ ఓటింగ్ యంత్రాలైన ఈవీఎం మిషన్, ఓటు నమోదు ప్రింటింగ్ యంత్రాలపై శనివారం నాడు స్థానిక శ్రీ శక్తి భవన్ కార్యాలయంలో బి ఎల్ వో లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సుధాకర్, ఇన్చార్జ్ ఎంపీడీవో భార్గవి, మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్లు తమ ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఓటర్లకు తెలియజేయాలని కోరారు. ఈవీఎం ఎలా వినియోగించాలి, ఓటు హక్కు గోప్యంగా ఎలా వినియోగించుకోవాలి, వివి ప్యాడ్ యంత్రాల పనితీరు లను డెమో ద్వారా అధికారులకు వివరించారు. తొమ్మిది సచివాలయాల పరిధిలో కొత్తగా ఓటు హక్కు వినియోగించుకునే వారికి బూత్ లెవెల్ అధికారులు యంత్రాల పనితీరును తెలియజేయాలని కోరారు.



## కొనసాగుతున్న కార్మికుల ఆందోళన

**గూడూరు, మేజర్ న్యూస్** ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గూడూరులో మున్సిపల్ పారిశుద్య కార్మికుల నిరవధిక సమ్మె 12 వ రోజుకు చేరుకొ%శీ%ది. మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు పోరాడుదాం... పోరాడుదాం... పోరాడుదాం... సాధిస్తాం... సాధిస్తాం... సాధిస్తాం... అనే నినాదాలతో మున్సిపాలిటీ కార్యాలయంను ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ గూడూరు పట్టణం సి.ఐ.టి.యు అధ్యక్షులు బి.వి.రమణయ్య కార్యదర్శి యస్.సురేష్, మున్సిపల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.రమేష్, ధారా కోటేశ్వరరావు, ఏ.ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పెంచల ప్రసాద్ పి.పి. మురళి,రాఘవయ్య,పట్టణ శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి.ప్రభావతి, వరలక్ష్మి, పోలమ్మ, మనేమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# 2024 ఎన్నికలే మన టార్గెట్



- ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలి
- టీడీపీ - జనసేన గెలుపే లక్ష్యం
- రానున్న రోజులు ఎంతో కీలకం
- ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లండి
- నెల్లూరు టీడీపీ శ్రేణులకు పలు సూచనలు చేసిన మాజీ మంత్రి నారాయణ.

**నెల్లూరు మేజర్ న్యూస్:** 2024 ఎన్నికలే మన టార్గెట్ అని,ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ టీడీపీ ముఖ్య నేతలకు సూచించారు. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి నారాయణతోపాటు, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు 28 డివిజన్లకు సంబంధించి టీడీపీ నాయకులు, ప్రెసిడెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ, 2024 ఎన్నికల్లో ఎలా పని చేయాలి.ఇలా పలు కీలక అంశాలతో టీడీపీ శ్రేణులకు నారాయణ దిశానిర్దేశం చేశారు. మన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు... వైసీపీ వైఫల్యాలు, అరాచకాలను తెలియజేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు తక్కువ సమయం ఉందని,ఈ రానున్న రోజులు ఎంతో కీలకమన్నారు. ప్రతీ ఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్తలు, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అభిమానులందరూ కలిసి కట్టుగా పని చేసి,విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లి,టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేయాలన్నారు. అదే విధంగా అధికారంలోకి వచ్చిన వైసీపీ నెల్లూరు నగరాభివృద్ధికి పూర్తిగా విస్మరించిందన్న విషయాన్ని వారికి వివరించాలన్నారు. ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చేసిందని,ఇదే మనకి మంచి సమయమన్నారు.

అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను గమనించిన వైసిపి ఎమ్మెల్యేలు ఎంపీ లు వైసిపి కి రాజీనామా చేస్తున్నారని అన్నారు.వైసిపి అధికారం చేపట్టాక ఏపీ అభివృద్ధి పదేళ్లు వెనక్కి నెట్టబడిందని, వైసిపి ప్రజలకు చెప్పుకునేందుకు కూడా ఒక్క అభివృద్ధి కూడా చేయలేదని, ప్రజా సేవ చేయడంలో వైసిపి పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు.. ఒక్క ఛాన్స్ పేరుతో గద్దెనెక్కిన జగన్ మోహన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని, నిర్దాక్షిణ్యంగా యధేచ్ఛగా ప్రజలను దోపిడీ చేయడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని ఎద్దేవా చేశారు

కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 2024ల వైసీపీ ఓటమి డిసైడ్ అయిపోయిందని ఎద్దేవా చేశారు. టీడీపీ - జనసేన గెలుపు ఖాయమన్నారు. నెల్లూరులో పొంగూరు నారాయణ భారీ మెజారిటీతో విజయం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అరాచక పాలనకు ప్రజలందరూ అంతం అందించాలి.



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్.**రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడాలని నాలుగన్నరేళ్ళ ఈ అరాచక పాలనకు ప్రజలందరూ అంతం అందించాలని మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ అన్నారు.శనివారం గూడూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు మీడియాతో మాట్లాడుతూ.అబద్దపు మాటలతో అధికారంలోకి వచ్చి నాలుగన్నరేల్లు అవుతుంది.మన రాష్ట్రాన్ని ఈ సైకో పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు దగాపడ్డారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నారు. రాష్ట్రంలో లాఅండ్ ఆర్డర్ గాడితప్పింది. దీన్ని సెట్ రైట్ చేయాలంటే చంద్రబాబు గారే సీఎం కావాలి.బాబు అధికారంలోకి రాగానే..మహాశక్తి: 18 ఏళ్ల పైబడిన మహిళలకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు.'తల్లికి వందనం' కింద ఇంట్లో చదువుకునే పిల్లలు అందరికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు.దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు.ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.యువగళం: నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు యా.3 వేలు, 20 లక్షల ఉద్యోగాలు.అన్నదాత: రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20 వేలుఇంటింటికీ నీరు: ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు, ట్యాప్ కనెక్షన్పూర్ టు రిచ్: పేదల ఆదాయం ఐదేళ్లలో రెట్టింపు చేసి సంపన్నులను చేయడంబీసీ రక్షణ చట్టం: వైసీపీ ప్రభుత్వంలోబీసీలపై దాడులు పెరిగాయి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీరక్షణ చట్టం తెచ్చి అండగా నిలవడం.ఈ ప్రభుత్వ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించేందుకే టీడీపీ 'జయహోబీసీ'తో ప్రజల ముందుకు వస్తుంది.బీసీలు బలహీనులు కాదు.బలవంతులనే నినాదంమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతంలక్షల మందిని నాయకులుగా తయారు చేసిన పార్టీ తెలుగుదేశం.బీసీలకు రాజ్యాధికారాన్ని ఇచ్చిన పార్టీ తెలుగుదేశం.వైఎస్సార్సీపీ హయాంలో 26 మందికి పైగా బీసీలు హత్యకు గురైయ్యారు. 650 మంది నాయకులపై తప్పుడు కేసులు పెట్టారు. రాష్ట్రంలో 43 మందికి పైగా ముస్లిం మైనార్టీలపై దాడులు జరిగాయి.బీసీలకు ఇచ్చిన వాగ్దానాలలో బీసీ కమీషన్, సబ్ ప్లాన్, నామినేటెడ్ పోస్టులలో 50 శాతం,అన్నికులాలకుకార్పొరేషన్లు, బీసీ ఉప వర్గీకరణ, ఐదేళ్లలో వెనుకబడిన తరగతులకు రూ. 75,000 కోట్లు ఖర్చు చేయడం వంటివి ఉన్నాయి.బీసీ కమిషన్, బీసీ ఉప వర్గీకరణలో ఎలాంటి పురోగతి లేదు.గత 3 సం, 56 కార్పొరేషన్లకు కేవలం 7132 కోట్లు కేటాయించారు. ఈ అరాచక పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు.

# గ్రామీణ యువత ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు యస్ సి బాలుర గురుకుల పాఠశాలలో శనివారం వాకాడు 1,2 సచివాలయాల పరిధి లోని గ్రామీణ క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట రత్నమ్మ, ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా క్రికెట్ బ్యాట్లను అందజేశారు.ఉపసర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి వర్సెస్ ఎంపీడీఓ గోపినాథ్ లు బాల్ బ్యాట్మెంటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరచారు.ఎంపీడీఓ తోట గోపినాథ్ మాట్లాడుతూ గ్రామీణ యువత ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కబడ్డీ, కోకో, క్రికెట్, బాల్ బ్యాట్మెంటబ్ ఆటలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో వాకాడు సచివాలయం కార్యదర్శి యస్ ఉమా మహేశ్వర రావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ లు పాల్గొన్నారు.



# సైన్స్ ఒలంపి యాడ్ పోటీ పరీక్షల్లో స్వర్ణాంధ్ర భారతి



**గూడూరు రూరల్, మేజర్ న్యూస్** గూడూరు రెండో పట్టణ పరిధిలోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నవంబర్లో జరిగిన సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో భాగంగా ఐఇఓ పరీక్ష ను శ్రీ స్వర్ణాంధ్ర భారతి స్కూల్ విద్యార్థులు 92 మంది వ్రాయడం జరిగిందని. ఆ స్కూల్ కరస్పాండెంట్ నవకోటి నాయుడు తెలియజేశారు. అందులో 14 మంది సెకండ్ లెవెల్ లో క్వాలిఫై కాగా 64 మందికి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లు సాధించడం జరిగింది. మరియు 14 మంది సైన్స్ ఒలంపియాడ్ క్వాలిఫైడ్ సర్టిఫైడ్స్ సాధించారని ఆయన తెలియజేశారు. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థాపకులు ఐఇఓ పరీక్షలో ఎక్కువ మంది క్వాలిఫై అయ్యారని ఆ పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ సి.డి.సునీల్ రాజ్, అకడమిక్ కోఆర్డినేటర్ కె. హరికృష్ణ, ప్రైమరీ ఇన్చార్జియన్ యన్. సింధు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సీసాల స్వాధీనం



**ఉదయగిరి మేజర్ న్యూస్** పట్టణం లో నిర్వహిస్తున్న మద్యం బెల్టు దుకాణంపై శనివారం రాత్రి తన సిబ్బందితో దాడులు నిర్వహించనట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల సమాచారం మేరకుపట్టణం లో అరుంధతి వాడాలో నిర్వహిస్తున్న మద్యం బెల్టు దుకాణంపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 46మద్యం సీసాలతోపాటు5బీర్లు లతో పాటు నాగేళ్ల మార్థమ్మా నాగేళ్ల బాలమ్మ లను అదుపులోకి తీసుకొన్నామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎంఎల్సీ పర్వతరెడ్డి సిఎం పరామర్శ



**గూడూరు, మేజర్ న్యూస్** చెన్నై అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, వై వి సుబ్బారెడ్డి సి యం కార్యాలయం నుంచి హరికృష్ణ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని అపోలో హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. తన యోగ క్షేమాలు కోరిన సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, వై వి సుబ్బారెడ్డితోపాటు సన్నిహితులు, శ్రేయోభిలాషులకు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# వాతావరణ మార్పులతో వరి చిరుదశలోని పిలకలు........ ఏడిఏ నాగార్జునసాగర్



**దక్కిలి మేజర్ న్యూస్ :** దక్కిలి మండలం,జిల్లాలో అనేకచోట్ల ఆర్ఎన్ఆర్ 15048 వరి రకమైన సుగర్ లెస్ పంటను సాగు చేస్తున్న ప్రస్తుత సీజన్ రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కారణం వరి నాట్లు వేసిన నెలకే పంటలో పిలకలు వచ్చే దశలో వెన్నులు రావడం వారి ఆందోళనకు కారణమైంది. మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. శనివారం వెంకటగిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగార్జునసాగర్ మండలంలో అనేక గ్రామాల వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ మాసంలో వరినట్లు వేసిన పొలాల్లో ముందుగానే చిన్నచిన్న కంకులు వేశాయని వాతావరణ పరిస్థితులు, రాత్రిపూట అధిక తేమా, పగటిపూట ఉష్ణోగ్రత లేకపోవడం ప్రధాన కారణంగా వారు చెప్పారు, అందుకు మంచి దిగుబడులు సాధించుటకు సస్య రక్షణ పద్ధతులు, ఎకరాకు ఉదయం 11 గంటల తర్వాత 20 కేజీల పొటాషియం పొలంలో వెదజల్లాలని, అదేవిధంగా ఆలస్యంగా వేసిన పొలంలో యూరియా, పొటాష్ రెండు కలిపి రెండు దపాలు పంటకు రైతులు అందించాలన్నారు, డిసెంబర్ మాసంలో వేసిన వరి పొలాల్లో ప్రతి దపా ఎకరాకు ఒక యూరియా బస్తా, 20 (%ఎశీజూ%)పొటాష్ కలిపి వేసుకోవాలన్నారు. జింకు లోపం కూడా వచ్చే అవకాశం ఉన్నందువలన ఎకరాకు లీటరు నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ లేదా సిలేటెడ్ జింక్ గాని రైతులు వాడుకోవాలన్నారు.వరి పొలంలో ఉల్లి కోడి ప్రభావం కూడా అధికంగా ఉందని అందుకు నివారణగా ఎకరాకు 6.5 ఫ్రిపోనిల్ గుళికలు వేసుకోవాలని వ్యవసాయ అధికారుల సూచనలతో సస్యరక్షణ పద్ధతులు పాటించాలన్నారు. వారి వెంట స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

# రాజకీయ నాయకుల చేత వర్క్ చేయించడమే నా హాబీ...



**- నా అభివృద్ధిని నేను చెప్పాల్సిన అవసరం లేదు...**

**- నా అభివృద్ధిని ప్రజలే నాకు చెబుతున్నారు**

**- 54 డివిజన్లను అభివృద్ధి చేసింది టీడీపీయే**

**- ప్రజల అనూహ్య స్పందన చూస్తుంటే...నా ఆనందానికి హద్దుల్లేవ్**

**- మాజీ మంత్రి పొంగూరు నారాయణ**

**- ఎమ్మెల్యే అనిల్‌పై సెటైర్లు**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరులో 54 డివిజన్లను అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వమేనని.. ఏ ఇంటికెళ్లినా...ఏ షాపుకెళ్లినా... మేము చేసిన అభివృద్ధిని...ప్రజలే మాకు గుర్తు చేస్తుండడం చాలా సంతోషంగా ఉందని... మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 53 డివిజన్‌లోని వెంకటేశ్వరపురం, 13 డివిజన్ యలమవారిదిన్నె ప్రాంతాల్లో బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నారాయణ డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆయనకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. డివిజన్లలోని ఇంటింటికి...ప్రతీ షాపుకెళ్లి...టీటీపీ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ...వైసీపీ చేస్తోన్న అరాచకాలను ప్రజలకి క్షుణ్ణంగా తెలియజేశారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఎక్కడికెళ్లినా... ప్రజల స్పందన అనూహ్యంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 54 డివిజన్లు అభివృద్ధి జరిగాయని ప్రజలే చెబుతుండడం సంతోషంగా ఉందన్నారు. ముస్లిం సోదరులకు బారా షహీద్ దర్గా అభివృద్ధితోపాటు...వాళ్ల కోసం బ్రహ్మాండమైన ఫంక్షన్ హాల్ కట్టించారని...అన్నా క్యాంటీన్లు, మటన్ మార్కెట్, చిరు వ్యాపారులకు మార్కెట్లను ఇలా ఎన్నో టీడీపీ హయాంలోనే జరిగాయని ప్రజలే అంటున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు... మేము ప్రజల వద్దకు వెళ్లి...అవి చేశాం...ఇవి చేశామని చెప్పుకోవాలి...కానీ ఇప్పుడు నేను వెళ్లితే...ఈ రోడ్డు మీరు వేశారు...ఈ కాలువ మీరు కట్టారు...ఇదంతా మీరే చేశారని నాకే వాళ్లు గుర్తు చేస్తున్నారని చెప్పారు. నేను ఏ ఇంటికెళ్లినా... మీరు చేసిన అభివృద్ధి మాకు గుర్తుందని...మిమ్మల్ని మేము ఎలా మరచిపోతామని చెబుతుంటే...ఎంతో ఆనందంగా ఉందన్నారు. డెవలప్‌మెంట్ చేస్తే...ప్రజలు మరచిపోరనే దానికి ఇదే నిదర్శనమన్నారు. నెల్లూరులో పెద్ద పెద్ద రోడ్లు వేయడంతోపాటు...స్లమ్ ఏరియాల్లో కూడా చిన్న చిన్న రోడ్లను కూడా టీడీపీ హయాంలోనే వేయడం జరిగిందని గుర్తు చేశారు. మా నాయకులు ఎక్కడ రోడ్డు కావాలంటే...ఆ ప్రాంతంలో రోడ్డు వేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని అడిగి...నిధులు తెచ్చి నెల్లూరుని అభివృద్ధి చేశామని తెలిపారు. ఇవన్నీ కూడా ప్రజలే నాకు చెబుతుంటే...నా ఆనందానికి హద్దులేవని సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు నా దృష్టికి కొన్ని సమస్యలు తీసుకువచ్చారన్నారు. కేవలం మూడు నెలలు మాత్రమే ప్రజలు ఓపిక పట్టాలని...అధికారంలోకి మన ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో...సర్వేపల్లి కెనాల్, జాఫర్ సాహెబ్ కెనాల్, పెన్నా రివర్ వద్ద...నారాయణ ఇళ్లన్నీ తీయించేస్తున్నాడని వైసీపీ నాయకులు ప్రచారం చేశారన్నారు. నేను ఉన్నప్పుడు...ఒక్క ఇంటిని కూడా టచ్ చేయలేదన్నారు. అప్పట్లో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతాయని...42వ డివిజన్‌లోనే రోడ్డునే ఆపేశానని చెప్పారు. నేను నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని...నిరుపేదల కష్టాలు...బాధలు అన్నీ తనకి తెలుసునన్నారు. నేను ఉండిన తాటాకు గుడిసెలోనే చదివానని...అక్కడే ఆనం వెంకటరమణారెడ్డికి కూడా చదువు చెప్పానని గుర్తు చేశారు. అప్పుడేమో నామీద తప్పుడు ప్రచారం చేశారు...కానీ ఇప్పుడు ఆ ఇళ్లను తొలగించింది వాళ్లేనని వైసీపీ నాయకులకి చురలకంటించారు. నాది ఇబ్బంది పెట్టే మనస్థత్వం కాదని... నేను ఉదయం 6 నుంచి రాత్రి 12 గంటలకి పని చేస్తూనే ఉంటానని చెప్పారు. నేను పని చేస్తా... అధికారుల చేత కూడా చేయిస్తానన్నారు. రాజకీయ నాయకుల చేత వర్క్ చేయించడం నా హాబీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ జహీర్, అధ్యక్షుడు సుధాకర్, జనరల్ సెక్రటరీ సాజిద్ , ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, 13వ డివిజన్ అధ్యక్షుడు తానే మస్తాన్,ఇంచార్జ్ కాయల తిరుపతి నాయకులు తేనేటి మరిదాసు, కాయల మధు, దాన మహేష్, పనికి ఓబులేసు, ముఖ్య నేతలు పాల్గొన్నారు

# అడిషనల్ ఎస్పీగా సౌజన్య బాధ్యతలు స్వీకరణ.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా పోలీసు కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ గా (అడ్మిన్) సి.హెచ్. సౌజన్య భాధ్యతలు స్వీకరించారు.సాదారణ బదిలీలలో భాగంగా ఏసీబీ రాజమహేంద్రవరం నుండి నెల్లూరు జిల్లాకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) గా విచ్చేసారు. సి.హెచ్. సౌజన్య 2012 బ్యాచ్ లో డి.యస్.పి. గా ఎంపికై తెనాలి, గుంటూరు క్రైమ్స్, ఇంటలిజెన్స్, చేవెళ్ళ, వికారాబాద్ పలు చోట్ల విధులు నిర్వహించి తనదైన ముద్రవేసారు.అనంతరం యస్.బి., డి .పి. ఒ సిబ్బంది, డి.సి.ఆర్.బి., ఎ.ఆర్., హెూం గార్డ్స్, సి.సి.సి., సైబర్ టీం, ఐ టి,కోర్ టీం తదితర అన్నీ విభాగాల అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు భద్రత.. పై అవగాహన. గూడూరు ఆర్టీవో ఆదినారాయణ



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గూడూరు ఆర్టీవో ఆదినారాయణ అన్నారు. డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన రోటరీ వెస్ట్ క్లబ్ సమావేశం లో ముఖ్య అతిదిదులుగాపాల్గొన్న గూడూరు ఆర్టీవో ఆదినారాయణ, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించారు. పోటు పాలెం హైవే రోడ్డు జంక్షన్ లో ఎక్కువగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యలు గురించి, సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, బైక్ నడిపే వాళ్లు హెల్మెట్ పెట్టుకోవాలని, సూచించారు. తిరుమల పైకి వెళ్ళేటప్పుడు ఏ గేర్ లో వెళ్లాలి, తిరుమల నుంచి దిగేటప్పుడు ఏ గేర్ లో దిగాలి వివరించారు. రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర ట్రాఫిక్ జామ్ గురించి దాని నివారణ గురించి కొన్ని సూచనలు చేశారు. తదనంతరం క్లబ్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి, కోస్టల్ జోన్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ హైవే నుండి క్రాస్ చేసి టప్పుడు సిగ్నల్ లైట్స్ తక్కువ కాంతి వలన దూరం నుండి వచ్చే వాహన దారులు ప్రమాదానికి గురవుతారని తెలిపెను.కాబోయే అసిస్టెంట్ గవర్నర్ వాసు గౌడ్ , ధనంజయ రెడ్డి , నాశన నాగులు , తాళ్లూరి శ్రీనివాసులు , కే రాఘవ రెడ్డి , సూర్య గిఫ్ట్ పార్క్ సుబ్రమణ్యం , విజయ భాస్కర్ రెడ్డి , పువ్వాడ సుధాకర్ , డ్రైవింగ్ స్కూల్ వాసు , గిరిబాబు , కృష్ణంరాజు , కోట కృష్ణ , రంగయ్య నాయుడు , గుబ్బ చంద్రశేఖర్ , దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి , గుత్తి విజయ్ కుమార్ , బలరాం రెడ్డి రోటరీ వెస్ట్ క్లబ్ సభ్యులందరూ కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్టీవో ఆదినారాయణ ని ఘనంగా సన్మానించారు.

# ఏరియా వైద్యశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఏరియా వైద్యశాలలో 20 కోట్లతో శరవేగంతో అభివృద్ధి చెందుతున్న పనులను శనివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరిశీలించారు. అనంతరం అక్కడి డాక్టర్స్ కు, కాంట్రాక్టర్ కొన్ని సూచనలు సలహాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పట్ల చూపుతున్న అపారమైన ప్రేమను ఏ విధంగా ఉందో తెలుసుకొనేందుకు ఏరియా వైద్యశాల అభివృద్ధి నిదర్శనమని, అంతేకాకుండా 50 కోట్లతో అల్లూరులో ప్రభుత్వ వైద్యశాల కూడా 50 కోట్ల అభివృద్ధితో పనులు జరుగుచున్నయని మొదటి స్లాబ్ కూడా జరిగిపోయిందని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే ఆయన చేస్తున్న పరిపాలనకు నిదర్శనమని, ఏ ఒక్కరు కూడా అనారోగ్యంతో కార్పొరేటర్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలను ఉండాలి అనే ఉద్దేశంతోనే ఇటువంటి కార్యక్రమాలు అభివృద్ధిరాష్ట్ర మొత్తం జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర యాదవ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ కలికి శ్రీహరి రెడ్డి పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, డాక్టర్లు, వైద్యశాల సిబ్బంది వైసిపి నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్టర్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికడదాం, పిల్లల అక్రమ రవాణా పై అవగాహన సదస్సు.





**కావలి మేజర్ న్యూస్:** కావలి జిల్లా పరిష త్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్బీ ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై తల్లిదండ్రుల పాత్ర మరియు బాల్యం బాలికల అక్రమ రవాణా పై తల్లిదండ్రులకు విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏఎంవి శేషమ్మ పాల్గొన్నారు శారీరకంగా మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆడపిల్లకు 18 సంవత్సరాలు వయసు నిండింతవరకు పెళ్లిళ్లు చేయరాదని ప్రభుత్వం మంజూరు చేస్తున్న అనేక రాయితీలు పథకాలు సద్వినియోగం చేసుకొని విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులు బిడ్డలను బాగా చదివించి మంచి ఉన్నత స్థితికి ఎదిగేందుకు వారు సహకరించాలని సూచనలు సలహాలు చేశారు. అలా కాకుండా బాల్యంలోనే తల్లిదండ్రులు పెళ్లిళ్లు జరిపించిన యెడల అలాంటి వారిపై ప్రభుత్వం వారు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యార్థినులు వారి తల్లిదండ్రులకు అన్ని విధముల నచ్చజెప్పి ఇష్టపడి కష్టపడి బాగా చదువుకొని మంచి ఉన్నత స్థితికి ఎదగాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ, ఈ అవగాహన సదస్సు వలన కొంతైనా బాలికల్లో వారి తల్లిదండ్రుల్లో మార్పు వస్తుందని సమాజంలో మంచి సంకేతాలు వెళతాయని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. బాల కార్మికుల వ్యతిరేక సంస్థ మహమ్మద్ అబ్దుల్ హలీం మాట్లాడుతూ, వాడు స్వగ్రామమునకు వెళ్లేటప్పుడు విద్యార్థులకు చదువుతోపాటు బాలికల స్థితిగతులు మీద అవగాహన బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఎక్కడ విద్య ఉంటుందో అక్కడ అభివృద్ధి ఉంటుందని తెలిపారు. నేటి బాలలే రేపటి భావితరాల పౌరులు వారు తెలిపారు. ప్రతి విద్యార్థిని చదువు ముందర పెళ్లి తర్వాత అనే నినాదంతో వారు ముందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో రక్తం ఫౌండేషన్ ఎం వి ప్రసాద్, మొగల్ సిరాజ్ ,జాగో షేక్ జమీర్ బ్రహ్మయ్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి భారీ విరాళం ఇచ్చిన పసుపులేటి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం కొత్త సత్రంలోని ఇందిరానగర్ లోఉన్న రాములవారి ఆలయ అభివృద్ధి కోసం 2,00,000 (రెండు లక్షల రూపాయల) భారీ విరాళాన్ని అందించారు పసుపులేటి సుధాకర్ గ్రామంలో పర్యటిస్తున్న ఆయనను స్థానికులు తమ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీంతో ఆలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని అప్పటికప్పుడే రెండు లక్షల రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. పసుపులేటి సుధాకర్. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి పసుపులేటి మంచి మనసుకు ధన్యవాదాలు చెప్పారు.

## 26వ వార్డులో జరుగుచున్న సిసి రోడ్లు డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్**: కావలి పట్టణంలో మున్సిపల్ వార్డు 26 లో జరుగుతున్న సిసి రోడ్లు డ్రైనేజీలను శనివారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దగ్గరుండి పరిశీలించారు అనంతరం అక్కడ పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి కనుమలపూడి నారాయణ ,వార్డు ఇంచార్జ్, కుందుర్తి కామయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ముంచుకొస్తున్న కరోనా ముప్పు - అప్రమత్తత అవసరం నృత్యాలతో అవగాహన కల్పించిన ఫిజియోథెరపి విద్యార్థులు.





**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణంలో స్థానిక కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో కరోనా పై వినూత్న రీతిలో అవగాహన కల్పిస్తున్న ఫిజియోథెరపీ విద్యార్థులుదేశంలో కరోనా మరణాలు కలవరపాటుకు గురి చేస్తున్నాయని రోటరీ క్లబ్ ప్రముఖులు,శ్రీలక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ డాక్టర్ కె మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీలక్ష్మి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులతో నృత్య రూపంలో కరోనాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ, ప్రజలనుఅప్రమత్తం చేసేందుకు తమ విద్యార్థులు రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ ల ఆధ్వర్యంలో , కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, డియస్పి వెంకటరమణల సహకారంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, రాబోయే రోజులలో కావలి పట్టణంలో పోలేరమ్మ జాతర, కలుగోళ శాంభవి అమ్మవారి ఊరేగింపు లాంటి పెద్ద కార్యక్రమాలలో పాల్గొనే భక్తులు మాస్కులను తప్పక ధరించాలని అన్నారు. జెయన్ 1 వేరియంట్, ఒమైక్రాన్ వేరియంట్ కంటే పది రెట్లు వేగంగా వ్యాపిస్తుందని, గత అనుభవాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.
ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, మహానగరాలకే పరిమితమైన ఫ్లాష్ మోబ్ ను కావలికి పరిచయం చేసిన విద్యార్థులను అభినందించారు. అలరించిన ఫ్లాష్ మోబ్ఫిజియోథెరపి, నర్సింగ్ విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మోబ్ ( మెరుపు బృంద నృత్యాలు ) ప్రజలను ఆకర్షించాయి. 15 నిముషాలు చొప్పున ఆర్టీసీ బస్టాండ్ ప్రవేశద్వారం వద్ద, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఆకస్మితంగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడి చైతన్యగీతాలకు నృత్యాలు చేసి, మాస్క్, సామజికదూరం, చేతులు తరచుగా శుభ్రం చేసుకోవడం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు మాస్కులు పంపిణి చేసారు.